జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 27 జులై 2024



## దొంగ అరెస్ట్
# బంగారం స్వాధీనం




సీసీఎస్ , ఖమ్మం 3 టౌన్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్లో ఈ రోజు ఉదయం దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అయిన ఉమా ప్రసాద్ ను గాంధీ చౌక్ నందు అనుమానస్పదం గా తిరుగుచుండగా అధీనంలోకి తీసుకున్నారు . అతని వద్ద నుండి.. ఖమ్మం 3 టౌన్ పి ఎస్ లో క్రైమ్ నెంబర్. 212 / 2024 యు / ఎస్ 457,380 ఐపిసి తో పాటు ఇంకా 7 కేసులలో దొంగిలించిన సొమ్ము నుండి సుమారు 21 లక్షల విలువ గల 29 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేశారు.

2

## లక్షల నిధులు ఇచ్చినా
# నిర్లక్ష్యం వీడని వార్డెన్లు

**నాసిరకం ఆహారంతో పిల్లలు ఆకలి కేకలు..**
**ముస్లిం మైనారిటీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన డాక్టర్ మట్టా...**



2

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలకు లక్షలు వెచ్చించి ముస్లిం మైనారిటీ పిల్లలు సుఖంగా, సంతోషంగా చదువుకోవాలనే ఉద్దేశంతో పట్టణం లో పోస్ట్ ఆఫీస్ రోడ్డు లో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తనిఖీ చేశారు.

# సైనికుల త్యాగాలు చిరస్మరణీయం




## జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్

సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు 1877 లో సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటిష్ వాళ్ళతో వుండం, మన దేశం తెచుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు.

3

# లక్షల నిధులు ఇచ్చినా నిర్లక్ష్యం వీడని వార్డెన్లు.

**నాసిరకం ఆహారంతో పిల్లలు ఆకలి కేకలు..**

**ముస్లిం మైనారిటీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన డాక్టర్ మట్టా...**





సత్తుపల్లి జులై26 ప్రజా జ్యోతి. ఆర్ సి.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలకు లక్షలు వెచ్చించి ముస్లిం మైనారిటీ పిల్లలు సుఖంగా, సంతోషంగా చదువుకోవాలనే ఉద్దేశంతో పట్టణం లో పోస్ట్ ఆఫీస్ రోడ్డు లో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో గుర్తింపు లేని విధంగా పప్పు ఉండటం, నాసిరకం పప్పు వాడటం, రసం ఘోరంగా ఉండటం, పనికిరాని అరటిపండ్లను ఉంచటం, నాణ్యతలేని సరుకులు వంటివి చూసిన మట్టా కు కలచివేసింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి లక్షల లక్షలు నిధులు ఇచ్చినా వార్డెన్లు స్వార్థం తోటి పిల్లలకు సరైన ఆహారం అందించటం లేదని స్వార్థం పూర్తిగా వీడి పిల్లల కోసం పని చేయాలన్నారు. జీతాలు తీసుకుంటూ పిల్లలకు సరైన ఆహారం అందించాలని సూచించారు. అనంతరం హాజరు పట్టికను తనిఖీ చేసినారు, పిల్లలకు ఎలాంటి ఆహారం పెడుతున్నారు, ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని ఆరా తీశారు. వసతి గృహంపై పూర్తిగా ఎంక్వయిరీ చేసిన నివేదిక పై అధికారులకు పంపిస్తాను, ఇలాంటి వార్డులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫుడ్ కాంట్రాక్టర్ పర్ఫెక్ట్ గా పని చేయాలని చిన్నారులకు అందుబాటులో ఉండాలి అని వసతిగృహాలకు చెడు పేరు తెస్తే సహించేది లేదని మండి పడ్డారు. అనంతరం ప్రిన్సిపల్ తో కూర్చొని జరిగిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాష, తోట సుజలారాణి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పసుపులేటి సమ్మయ్య వర్ధంతి సందర్భంగా శాంతి నిలయంలో అన్నదానం



బోనకల్, జూలై 26, ప్రజా జ్యోతి:మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణానికి చెందిన అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ ఆఫీసర్ అమరజీవి పసుపులేటి సమ్మయ్య 3వ వర్ధంతిని మండల కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలో ఉన్న అనాధ దివ్యంగులకు పసుపులేటి సమ్మయ్య భార్య పసుపులేటి కరుణ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అమ్మ నాన్నలు లేని అనాధ దివ్యాంగ చిన్నారుల మధ్య తన భర్త పసుపులేటి సమ్మయ్య వర్ధంతిని నిర్వహించిన కరుణను ప్రత్యేకంగా అభినందించారు.మన కుటుంబానికి సంబంధించిన ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలోని పిల్లల మధ్య జరుపుకోవడం వలన ఇక్కడ ఉన్న అనాధ దివ్యాంగ పిల్లలకు కూడా ప్రయోజనం కలుగుతుందని, మానవత్వంతో ప్రతి ఒక్కరు దివ్యాంగులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కరుణ, శ్రీలక్ష్మి సారిక, ప్రణవి, సమ్మయ్య కుమారులు పసుపులేటి ప్రశాంత్, పసుపులేటి వివేక్, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్ బంగారం స్వాధీనం






ఖమ్మం క్రైమ్ జూలై 26 ప్రజా జ్యోతి : సీసీఎస్ , ఖమ్మం 3 టౌన్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్లో ఈ రోజు ఉదయం దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అయిన ఉమా ప్రసాద్ ను గాంధీ చౌక్ నందు అనుమానస్పదం గా తిరుగుచుండగా అధీనంలోకి తీసుకున్నారు . అతని వద్ద నుండి.. ఖమ్మం 3 టౌన్ పి ఎస్ లో క్రైమ్ నెంబర్. 212 / 2024 యు / ఎస్ 457,380 ఐపిసి తో పాటు ఇంకా 7 కేసులలో దొంగిలించిన సొమ్ము నుండి సుమారు 21 లక్షల విలువ గల 29 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేశారు.పోలీసుల తెలిపిన నిందితుడి వివరాలుసంపటి ఉమా ప్రసాద్ , ఏ ఉమా బల్లేపల్లి , ఖమ్మం కేసు యొక్క వివరాలు

సారదినగర్ లో జూన్ 20న రాత్రి పూట ఫిర్యాదుదారుడు ఇంటి కి తాళం వేసి వెళ్లి గత నెల 25 న ఖమ్మం తిరిగి వచ్చి , చూచుకోనగా ముందు తలుపు పగులగొట్టి పడక గది అల్మారాలోని బంగారు ఆభరణాలను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని ఫిర్యాదుదారుడు వచ్చి ఖమ్మం 3 టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు .ఈ కేసు లో %జజూ% ఖమ్మం సిబ్బంది మరియు ఖమ్మం 3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ %ణ%. రమేష్ మరియు సిబ్బంది కలిసి పాత నేరస్తుల పై నిఘా ఉంచగా పాతనేరస్తుడు సంపట ఉమా ప్రసాద్ అనుమాన స్పదం గా తిరుగుచుండగా అతనిని పట్టు కొని విచారించగా ఈ కేసు తో పాటు ఖాన పురం హవేలీ పోలీసు స్టేషన్ లో 2 కేసులు వైరా పోలీసుస్టేషన్ పరిధి లో 2 కేసులు మరియు ఖమ్మం 2 టౌన్ పరిధి లో 3 కేసులు మరియు ఖమ్మం 3 టౌన్ పరిధి లో ఒక కేసు లో దొంగతనంనకు పాల్పడినట్లు గా నేరం ఒప్పుకొన్నాడు. అతని వద్ద నుండి సుమారు 289 గ్రాముల బంగారపు వస్తువులు సుమారు 21 లక్షల విలువ గల వాటిని పోలీసుల రికవరీ చేశారు.ఈ కేసులలో సిసిఎస్ , ఎసిపి , ఎం .భోజరాజు , ఖమ్మం టౌన్ ఎసిపి , ఎస్వీ రమణ మూర్తి , సీసీఎస్ , ఇన్స్పెక్టర్లు , బి . బాలాజీ , బి . రాజు , మరియు ఖమ్మం 3 టౌన్ డి.రమేష్ మరియు సిబ్బంది , సిసిఎస్ సిబ్బంది బి . మంగిత్య , ఎం . గజేంద్ర , ఎస్ . శ్రీనివాస్ , కె . సుధాకర్ , కె.శ్రీనివాస్ , లను CP ఖమ్మం అభినందించారు...

## బాలికల పూర్తి చదువు -దేశ భవితకు వెలుగు





బోనకల్, జూలై 26, ప్రజా జ్యోతి:ఎఫర్ట్ సంస్థ బాలికల యొక్క చదువు ఆవశ్యకత గురించి నిర్వహిస్తున్న పూరి పడాయి దేశ్ కి బలాయి అనే క్యాంపెయిన్ లో భాగంగాబోనకల్ గ్రామం లోనీ హై స్కూల్ నందు యుక్త వయస్సు బాలబాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ మాట్లాడుతూ బాలికల యొక్క పూర్తి చదువు అనగా మాధ్యమిక మరియు ఉన్నత విద్యను ఎటువంటి అవరోధాలు లేకుండా పూర్తి చేసినప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడం వల్ల ఒక మంచి కుటుంబాన్ని నిర్వహించగలుగుతారని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలకు విద్య ద్వారా మాత్రమే తమ భవిష్యత్తు గురించి నిర్ణయించుకునే శక్తి వస్తుందని, తమ కాళ్లపై తాము నిలబడే విధంగా అవగాహన కలుగుతుందని అన్నారు. విద్య ద్వారా వారు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా మరియు శారీరకంగా జరిగే అవరోధాలను తట్టుకోగలరని లేనట్లయితే బాల్య వివాహాలకు, లైంగిక పరమైన వేధింపులకు గురయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్లు రాణి, అరుణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలికల యొక్క పూర్తి విద్య గురించి పూరి పడాయి దేశ్ కి బలాయి అనే క్యాంపెయిన్ ను ఆగస్టు 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు శారీరక మరియు మానసిక అభివృద్ధికి ఉపయోగపడే జీవన నైపుణ్యాలను నేర్పించారు.

## సాయిస్ఫూర్తిలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులు...





సత్తుపల్లి జులై26 ప్రజా జ్యోతి ఆర్ సి : మండల పరిధిలోని గంగారం లో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో యాక్సెంచర్ అమెరికన్ బహుళ జాతి వృత్తిపరమైన సేవల సంస్థ చెన్నై వాళ్ల చే ఆఫ్ లైన్ డ్రైవ్ శుక్రవారం నిర్వహించారు. ఈ డ్రైవ్ కు బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న అన్ని బ్రాంచీల విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలు ప్రీ ప్లేస్మెంట్ టాక్, టెక్నికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్, కోడింగ్ స్కిల్స్ ఎవల్యూషన్, టెక్నికల్ హెచ్ ఆర్ లు వన్ టు వన్ ఇంటర్వ్యూలు నిర్వహించినారు. ఈ ఇంటర్వ్యూల కు మొత్తం 42 మంది విద్యార్థులు హాజరయ్యారు. తుది జాబితాకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇంటిలిజెంట్ అండ్ మిషన్ లెర్నింగ్(సి ఎస్ ఎం) పులగం. లక్ష్మీ ప్రసన్న, రెండవ వ్యక్తిగా కిష్టం.మానస అర్హత సాధించారు. వీరికి వార్షిక వేతనం 4.6 లక్షలు ఇవ్వటం జరుగుతుందని, విద్యార్థులు వెంటనే మెడికల్ స్క్రీనింగ్ పూర్తిచేయటం, మరియు బీటెక్ పూర్తయిన వెంటనే ఉద్యోగంలో జాయిన్ అవ్వటం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రతిభావంతులకు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు సంస్థలు వడిసి పట్టుకునేందుకు ఇలాంటి డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నారని,యువతకు ముందు ముందు ఎన్నో అవకాశాలు మరెన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరినారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త హెట్రో ఫార్మాసిటీ కంపెనీ అధినేత రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తిగా కళాశాల చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి అన్విధ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి అన్ని బ్రాంచీల విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి యన్ వి కృష్ణా రెడ్డి విద్యార్థులను అభినందించారు.

## సాగర్ జలాలు మూడు నుండి రెండవ జోన్ మార్పు బడ్జెట్లో పెద్దపీట

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాలాభిషేకం



ఎర్రుపాలెం, జూలై 26, ప్రజాజ్యోతి : నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూడవ జోన్ లో ఎర్రుపాలెం మండలం, మధిర మండలంలో కొన్ని గ్రామాలు ఉన్నాయి, సాగర్ టెయిల్ ఎండ్ కావడంతో వానాకాలం సీజన్లోనూ సాగునీరు అందడం లేదు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేసి ఆయకట్టును రెండో జోన్లోకి తీసుకువచ్చేలా ప్రతిపాదన సిద్ధం చేశారు. ఈ మేంకు డ్యామ్ కాల్వల నిర్మాణానికి బడ్జెట్లో 500 కోట్లును అంచనా వ్యయంగా పొందుపరిచారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఐటీ జమ్ములో సీటు సాధించిన పేద గిరిజన బిడ్డకు ఆర్థిక వితరణ



కూసుమంచి జూలై26 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలం ఎర్రగడ్డతండ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న వడిత్య. నాగేశ్వరరావు కుమార్తె రమ్య ఐటీ జమ్ములో సీటు రావడంతో కాలేజీ ప్రవేశంకు,ప్రయాణం ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు రామా శ్రీను సతీమణి రజిత,కుమారుడు మణీష్,తహాశీల్దారు సురేశ్ కుమార్ తో కలిసి శుక్రవారం తహాశీల్దారు ఆఫీస్ లో ఆర్థిక వితరణ రూ,10వేలు రమ్యకు అందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జర్పుల శ్రీనివాస్, రామా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

ఖమ్మం ప్రతినిధి జులై 26 ప్రజా జ్యోతి.జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాళ్ళతో, అదనపు కలెక్టర్ విద్యాలయాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉండగా, ఇందులో 4775 మంది విద్యానభ్యసిస్తూ, వసతి పొందుతున్నారన్నారు. విద్యాలయాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు వుండరాదన్నారు. విద్యాలయాల లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రిన్సిపాళ్లు తమ జాబ్ చార్ట్ ప్రకారం నడుచుకోవాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు షెడ్యూల్ ప్రకారం విద్యాలయాల తనిఖీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కేజీబివి జిసిడివో భూలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలు చిరస్మరణీయం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్

కార్గిల్‌యుద్ధవిజయందేశానికిగర్వకారణం సైనికుల వీరోచిత పోరాటం ఎన్నటికీ మరిచిపోలేనిది



ఖమ్మంప్రతినిధిజులై26ప్రజాజ్యోతి.: సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు 1877 లో సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటిష్ వాళ్ళతో వుండం, మన దేశం తెచుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26తో రజతోత్సవం జరుపుకుంటుందని ఆయన అన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్,స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, జిల్లా మాజీ సైనికుల అసోసి యేషన్ అధ్యక్షులు సుబే దార్ మేజర్ మ హబూబ్ సు భాని, జనరల్ సెక్రటరీ పి. కృష్ణమూర్తి, వైస్ ప్రె సిడెంట్ ఏ. సురేష్ బాబు, వింగ్ కమా ం డర్ సురేంద్ర, అధికా రులు తదితరులు పాల్గొన్నారు.




# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

ఖమ్మం ప్రతినిధి జులై 26 ప్రజా జ్యోతి.జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాళ్ళతో, అదనపు కలెక్టర్ విద్యాలయాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉండగా, ఇందులో 4775 మంది విద్యానభ్యసిస్తూ, వసతి పొందుతున్నారన్నారు. విద్యాలయాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు వుండరాదన్నారు. విద్యాలయాల లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రిన్సిపాళ్లు తమ జాబ్ చార్ట్ ప్రకారం నడుచుకోవాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు షెడ్యూల్ ప్రకారం విద్యాలయాల తనిఖీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కేజీబివి జిసిడివో భూలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య కళాశాల ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాజేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి జులై 26 ప్రజా జ్యోతి. : ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను కాంట్రాక్ట్ బేసిస్ లో భర్తీ చేయుటకు ఈ నెల 30 న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ప్రొఫెసర్లు - 9, అసోసియేట్ ప్రొఫెసర్లు - 11, అసిస్టెంట్ ప్రొఫెసర్లు - 7, మొత్తం 27 పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఇట్టి ఖాళీలను వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన ఎంపిక చేయబడతాయని, వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీలు, ఇతర వివరాలు కళాశాల వెబ్ సైట్ www.gmckhammam.gov, జిల్లా వెబ్ సైట్ https: khammam.telangana.gov.in నందు పొందుపర్చినట్లు




ప్రిన్సిపాల్ తెలిపారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా జిల్లా సెలక్షన్ కమిటీ నేతృత్వంలో ఎంపిక చేసి, నియామకపు పత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ ని సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి.

**ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన చేయకపోవడం సిగ్గుచేటు.**

**యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి తుడుం.ప్రవీణ్ డిమాండ్**

**యస్.యఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం, నిరసన**




ఖమ్మం జులై 26 ప్రజా జ్యోతి. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం కేటాయించకుండా కేవలం 7.3% కేటాయించారని వెంటనే బడ్జెట్ నీ సవరించాలని,ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన చేయకపోవడం సిగ్గుచేటనీ మెస్ చార్జీలు,స్కాలర్ షిప్స్,రియంబర్స్ మెంట్ పెంపుకు నిధులు ఎక్కడా..? అని తుడుం.ప్రవీణ్ ప్రశ్నించారు.స్థానిక ముస్తఫానగర్ లోని శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు యస్.యాఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు.దాని గురించి చర్చే లేదు. యూనివర్సిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు ఫలహారం పంచినట్లు పంచారు. యూనివర్సిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్సిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఆయన ప్రశ్ని%శీ%చారు.రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్,భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్సిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు,మహిళ యూనివర్సిటీఅభివృద్ధి కోసం. 500 కోట్లు నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్సిటీ కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్సిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్సిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్సిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ,వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదు.పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ ఐ భావిస్తోంది.గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యస్.యఫ్.ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి దొంతేబోయిన.వెంకటేష్, నాయకులు మహేష్,నరేష్,సురేష్,మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ గా దోమా ఆనంద్ బాబు.



సత్తుపల్లి జులై26 ప్రజా జ్యోతి. ఆర్ సి : కాంగ్రెస్ నాయకుడు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అనుచరుడు వారి గెలుపు కోసం పోరాడిన నాయకుడు, సత్తుపల్లి పట్టణం జవహర్ నగర్ కి చెందిన దోమ ఆనంద్ బాబు సత్తుపల్లి, వేంసూర్ మండలాల అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా శుక్రవారం నియమించారు. చైర్మన్ తోపాటు పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. వేంసూర్ మండలానికి చెందిన గొర్ల వెంకట అప్పారెడ్డి వైస్ చైర్మన్ గా, డైరెక్టర్లుగా తడికబెళ్ళ అంజయ్య, వినుకొండ కృష్ణ, మహమ్మద్ అక్బర్, చిలుకుర్తి జగన్నాధ రావు, వేముల చిట్టెమ్మ ,రావి సత్యనారాయణ, మాన్నేని నాగేశ్వరరావు, దాసరి రామకృష్ణారెడ్డి, పామర్తి లక్ష్మి, గుడిమెట్ల నాగలక్ష్మి, నడిపల్లి శ్రీనివాసరావు, నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఏ డాక్టర్ రాగమయి దయానంద విజయ్ కుమార్ మాపై నమ్మకం నుంచి ఈ పదవి ఇవ్వటం ఆనందంగా ఉందని, రైతులకు మరింత సేవ చేసే అదృష్టం మాకు దక్కినందుకు చెడ్డ పేరు తీసుకు రాకుండా అభివృద్ధి పదంలో రైతులు ఉండేందుకు మా వంతు కృషి చేస్తామని అన్నారు. పాలకవర్గం మొత్తం మంత్రి తుమ్మల నాగేశ్వరావు అభినందనలు తెలిపారు.

# ముదిగొండలో రెండు డెంగ్యూ కేసులు నమోదు.





ముదిగొండ జులై 26(ప్రజా జ్యోతి) ూ: మండల కేంద్రమైన ముదిగొండతోపాటు,సువర్ణాపురంలో రెండు డెంగ్యూ కేసులు నమోదయాయని పిహెచ్చి వైద్యాధికారి అంకం అరుణాదేవి శు క్రవారం తెలిపారు.ముదిగొండ,సువర్ణాపురం గ్రామాలను ఆమె సందర్శించి,ఇండ్ల పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ జ్వరాలు వచ్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు.వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె చెప్పారు.ఇంటి పరిసరాలలో నీటిని నిల్వ ఉంచరాదని,వ్యక్తిగత శు భ్రతతోపాటు,ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంట్లో వాడుకున్న నీరుతోపాటు,మురికి నీరును బయటికి పంపించాలన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలన్నారు. పారిశుధ్యాన్ని నిర్మూలించి,పరిశు భ్రత లేని ప్రదేశాల్లో శానిటేషన్,బ్లీచింగ్ చల్లించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆమె సూచించారు. డ్రైనేజీలు,టైర్లు,పాత గాబులు,ఖాళీగా ఉన్న డ్రమ్ముల్లో నీటి నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి అంకం అరుణాదేవి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో హెచ్ఇవో వెంకట రెడ్డి,హెల్త్ సూపర్వైజర్స్ లత,రత్నకుమారి, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరిగి సొంత గూటికి చేరిన ఉమ్మనేని రవి



బోనకల్,జులై 26, ప్రజాజ్యోతి: మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మనేని రవి తిరిగి మళ్లీ స్వంత గూటికి చేరుకున్నారు. గురువారం రాత్రి గ్రామ సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు సమక్షంలో సిపిఎం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉమ్మనేని రవి మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడుగా, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడిగా, పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శిగా పనిచేశానని అయన తెలిపారు. ఈ మధ్య కాలం లో కొన్ని అనివార్య కారణాలవల్ల కొంతకాలంగా సిపిఎం పార్టీకి దూరంగా ఉన్ననని తిరిగి మళ్లీ సిపిఎం పార్టీలో కొనసాగుతానని అయన తెలిపారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించిన పార్టీ కోసం కట్టుబడి పనిచేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కన్వీనర్ ఏడునూతల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, గ్రామ కమిటీ సభ్యులు పొన్నం రాంబాబు, బండి చంద్రరావు, కళ్యాణపు బుచ్చయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు, పార్టీ సభ్యులు పొన్నం రామచంద్రరావు, కోట కాటయ్య, తమ్మారపు లక్ష్మణ్ నల్లమోతు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం పాలక మండల సభ్యులు ప్రమాణ స్వీకారం.



ముదిగొండ జులై 26(ప్రజా జ్యోతి): మండలపరిధిలో ముత్తారం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇన్చార్జి ఈవో రెంటాల సమత సమక్షంలో శుక్రవారం నూతన పాలక మండల సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం పాలక మండల సభ్యులు,దేవాలయ పాలకమండలి చైర్మన్ గా తాళ్లూరి జీవన్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సీతారామచంద్రస్వామి దేవాలయంకు ఏడుగురు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఉత్తర్వులు జారీ చేసిన విషయము విధితమే.

ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు,మధిర నియోజకవర్గ ఇంచార్జ్ వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లెట్ బాబు,మల్లెల అజయ్,పిల్లుట్ల రాఘవ గ్రామ మాజీ సర్పంచ్ తాళ్ల నాగయ్య,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ.

## చేతన ఫౌండేషన్ చేయూత.



ముదిగొండ జూలై 26(ప్రజా జ్యోతి) : మండలంలోని పెద్దమండవ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులను చేతన ఫౌండేషన్ అధ్యక్షుల వెనిగళ్ళ అనిల్ కుమార్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతారామిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా చేతన ఫౌండేషన్ అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్ కుమార్ మాట్లాడుతూ కరోనా విపత్తు సమయంలో కూడా పేద విద్యార్థులకు ఆన్లైన్ బోధన కోసం ల్యాప్టాప్స్ ప్రభుత్వ పాఠశాలలకు,డిజిటల్ తరగతులు, మారుమూల గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులకు,ఫౌండేషన్ ద్వారా సోలార్ లైట్స్, మహిళా సాధికారతలో భాగంగా కుట్టుమిషన్లు గ్రైండర్లు పంపిణీ చేసామన్నారు. వీధి వ్యాపారులకు,తోపుడుబండ్లు,ఐసవతారకం ఎండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి సహకారంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యాపరంగా సహాయం చేసిన చేతన ఫౌండేషన్ వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణమ్మ అభినందించారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో చేతన ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ దొడ్డ సీతారామయ్య,చంద్రకాని నవీన్,షేక్ రషీద్,గ్రామ మాజీ ఉపసర్పంచ్ కోడె బాబు,పాఠశాలల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు వితరణ.



గ్రేస్ సర్వీస్ సొసైటీ ఔదార్యం.

ముదిగొండ జూలై 26(ప్రజా జ్యోతి) : మండలపరిధిలో మేడేపల్లి ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఔదార్యంతో వితరణగా అందించిన బ్యాగులు,నోట్ పుస్తకాలు శుక్రవారం ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు,బ్యాగులు అందజేసిన గ్రేస్ సర్వీస్ సొసైటీ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రమేష్,గ్రేస్ సర్వీస్ సొసైటీ ఉపాధ్యక్షులు ప్రసాద్,మేడేపల్లి, ముదిగొండ,వమ్మి హైస్కూల్స్ హెచ్ఎంలు బండి నాగేశ్వరరావు,శాంతికుమారి,డి రమణయ్య పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ సాహెబ్ అలీ, పాఠశాలల ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంజాయి నిందితుడు పై కేసు నమోదు...

చింతకాని జూలై 26 ప్రజా జ్యోతి : గంజాయి నింతుడి పై కేసు నమోదు చేసి కోర్టుకి తరలించామని షేక్ ఎస్ఐ నాగుల మీరా తెలిపారు మండల పరిధిలో ని నాగలవంచ గ్రామంలో తన ఇంట్లో గంజాయి మొక్కల్ని పెంచుతూ గంజాయిని సైతం సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కిన నిందితుడు కందిమల్ల వెంకటేశ్వర్లుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అయన తెలిపారు

## అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు సంతృప్తి



చింతకాని జూలై 26 ప్రజా జ్యోతి : తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తినిచ్చిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు రావు తెలిపారు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అంబటి,కిసాన్ సెల్లు అధ్యక్షులు కొప్పుల గోవిందరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను సంతృప్తి పరిచే విధంగా వుందన్నరు

ముఖ్యం గా రైతులుకు , ఉద్యాన శాఖ లకు, గ్రామీణ ప్రాంతాల అభ్యుద్ధికి, బిసి , ఎస్సీ, ఎస్టీలకు , విద్యా, వైద్యం లకు కూడ నిధుల కేటాయింపు చేయటం జరిగిందన్నారు ." రైతే రాజు" "పల్లే సీమలు అబివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లు" అనే నానుడి ని నిజం చేస్తూ, ఈ బడ్జెట్ లో నిధులను కేటాయించరన్నారు . వందల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తూ రైతులకు హామీ ఇచ్చిన విధంగా. అన్ని వర్గాలను సంతృప్తి పరిచే విధంగా రాష్ట్ర బడ్జెట్ ను తీర్చి దిద్దిన , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మన మధిర ముద్దు బిడ్డ ఆర్థిక, విద్యుత్ మంత్రి వర్యుల శ్రీ మల్లు భట్టివిక్రమార్కకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగర్జున, మండల కాంగ్రెస్ నాయకులు, కంచం కోటేశ్వరరావు, షేక్ మజీద్, ఇటికరాల లెనిన్, ఆత్మకూరి రవికుమార్, కాశిమ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ బాధ్యతలు తీసుకున్న రోజే పారిశుద్ధ్య పనులు




ఎంపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అంజయ్య

తిరుమలాయపాలెం, జూలై 26, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో బదిలీపై వచ్చిన అంజయ్య మొదటి రోజే పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. మండల ఎంపీవో ఆధ్వర్యంలో కాకరవాయి పంచాయితీ సెక్రటరీ అంజయ్య, పంచాయితీ బాధ్యతలు స్వీకరించారు. కాకరవాయి గ్రామం నుంచి బదిలీ పై వెళుతున్న సెక్రటరీ మేకల పావని పంచాయితీ యొక్క బాధ్యతలను ప్రస్తుత సెక్రటరీకి అప్పగించారు. కాకరవాయి గ్రామంలో మండల ఎంపీ ఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్మికులతో కలిసి గ్రామ వీధులను పరిశీలించి వర్షాకాలంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను వివరించారు. మండల అధికారి సిలార్ సాహెబ్ ఆదేశాల మేరకు కాకరవాయి ప్రత్యేక అధికారి ఎంపీఓ సూర్యనారాయణ గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు గ్రామ సెక్రెటరీ తో కలిసి నిర్వహించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా తాగునీటి వనరులు కలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి వివరించారు. అనంతరం దోమల నివారణకు అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టారు.

## బాణాపురంలో వైద్యశిబిరం.




ముదిగొండ జూలై 26(ప్రజా జ్యోతి) : మండలపరిధిలో బాణాపురంలో వల్లభి పిహెచ్సి వైద్యాధికారి కె ధర్మేందర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి ధర్మేంద్ర మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వివరించారు. గ్రామాల్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని,మురికి నీరు,నిల్వ లేకుండా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా రోగాలు రాకుండా ప్రజలు ఆరోగ్య నియమాలు పాటిస్తూ,జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరాలు వస్తే వెంటనే డాక్టర్లని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలలో శానిటేషన్ బ్లీచింగ్ చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ వాల్మీకి కిషోర్,పంచాయతీ కార్యదర్శి వేమూరి నాగమణి,ఆశ వర్కర్లు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జూపేడ గ్రామంలో మూడవ రోజు వైద్య శిబిరం



విష జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి.

సబ్సెడ్ మెడికల్ ఆఫీసర్ వసుంధర.

తిరుమలాయపాలెం, జూలై 26: ప్రజా జ్యోతి : ప్రజల ఆరోగ్యం కోసమే వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సబ్సెడ్ మెడికల్ ఆఫీసర్ వసుంధర తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలోని జూపేడ గ్రామంలో విష జ్వరాలు ప్రభలిస్తుండడంతో గత మూడు రోజులుగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జ్వర పీడితుల ఆరోగ్య స్థితిని తెలుసు కున్నారు .గ్రామంలలో జ్వరాలు అదుపులోకి వచ్చే వరకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని చెప్పారు. దోమలు నివారణ చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. గృహాలను సందర్శించి, జ్వరాలపై ఆరా తీశారు. గ్రామంలో జ్వర నిర్ధారణ పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచుతూ పర్యవేక్షించారు.

# సైబర్ నేరగాళ్ల బారినపడి పోగొట్టుకున్న 3.4 లక్షల నగదు

## గంట వ్యవధిలోనే ఫ్రిజ్ బాధితులు వేంటనే స్పందించి ఫిర్యాదు

**చేయడంతో నగదు సైబర్ నేరగాళ్ల ఖాతాలకు వెళ్లకుండా నిలిపివేత**

**సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన వేంటనే 1930/ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే బాధితులకు మేలు**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం క్రైమ్ జూలై 26 ప్రజా జ్యోతి. : సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన గంటలో ఫిర్యాదు చేయడం వల్ల బాధితులకు మరింత వేగంగా మేలు జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఇటీవల కాలంలో రోజుకో రకం సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయని, సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు మోసాల బాట పట్టి మాయమాటలతో అమాయకులను నమ్మించి అందిన కాడికి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆన్‌లైన్‌లో అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవటం కన్నా.. అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని పెర్కొన్నారు.ఇటీవల నగరానికి చెందిన ఓ యువతి కి చెందిన ఇంస్టాగ్రామ్, వాట్సప్, టెలిగ్రామ్ అప్లికేషన్స్ లో వచ్చిన లింక్ ను క్లిక్ చేయడంతో రోజు వారిగా మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఆదాయం వస్తుందని వచ్చిన మెసేజ్ నమ్మి విడతల వారిగా రూ. 3,43,000/- రూపాయలు పోగొట్టుకున్నారని, అయినప్పటికీ వేంటానే 1930 కాల్ చేసి ఫిర్యాదు



చేయడంతో సైబర్ నేరగాళ్ల బ్యాంక్ ఖాతాలకు వెళ్లకుండా ఫ్రిజ్ చేయడం జరిగిందన్నారు.అనాధికార ఇన్వెస్ట్మెంట్ పోర్టల్, గిఫ్ట్‌లు, కేవైసీ అప్డేట్, క్యాష్ బ్యాక్ ఆఫర్లు,స్కీములు,లోన్లు, జాబ్, వీసా, లాటరీల పేరుతో సైబర్ నేరస్తుల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే మరో ఆలోచన లేకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్?కు ఫోన్ చేసి వివరాలు చెప్పిన లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ / పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా తెలియని నంబర్ల నుంచి మెసేజ్‌లు, కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని ఇంటర్నేషనల్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, కొందరు కేటుగాళ్లు విదేశీ కోడ్ నంబర్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి కాల్స్ పట్ల అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. మెసేజ్‌లు, స్పామ్ కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని సూచించారు

---

# పాత నేరస్తుడు నుండి 21 లక్షల విలువగల 29 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేసిన పోలీసులు




ఖమ్మం క్రైమ్ జూలై 26 ప్రజా జ్యోతి. : ఖమ్మం సి.పి సునీల్ దత్ ఆదేశాల మేరకు , సీసీఎస్ , ఖమ్మం , ఖమ్మం 3 టౌన్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్లో ఈ రోజు ఉదయం దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అయిన ఉమా ప్రసాద్ ను గాంధీ చౌక్ నందు అనుమానస్పదం గా తిరుగుచుండగా అధీనంలోకి తీసుకున్నారు . అతని వద్ద నుండి.. ఖమ్మం 3 టౌన్ పి ఎస్ లో %జతీ అశీ.212 / 2024 బ / ం 457,380 IPC తో పాటు ఇంకా 7 కేసులలో దొంగిలించిన సొమ్ము నుండి సుమారు 21 లక్షల విలువ గల 29 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేశారు.

**పోలీసుల తెలిపిన నిందితుడి వివరాలు**

సంపటి ఉమా ప్రసాద్ , ఏ ఉమా 24 సంవత్సరాలు , R /O 5-257 , రామాలయం వీధి , పాండురంగాపురం , బల్లేపల్లి , ఖమ్మం , సెల్ నెం .6301043091.

**కేసు యొక్క వివరాలు**

సారదినగర్ లో తేది 20.06.2024 రాత్రి పూట ఫిర్యాదుదారుడు ఇంటి కి తాళం వేసి వెళ్లి తేదీ 25.06.2024 న ఖమ్మం తిరిగి వచ్చి , చూచుకోనగా ముందు తలుపు పగులగొట్టి పడక గది అల్మారాలోని బంగారు ఆభరణాలను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని ఫిర్యాదుదారుడు వచ్చి ఖమ్మం 3 టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు .ఈ కేసు లో CCS ఖమ్మం సిబ్బంది మరియు ఖమ్మం 3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ D. రమేష్ మరియు సిబ్బంది కలిసి పాత నేరస్తుల పై నిఘా ఉంచగా పాతనేరస్తుడు సంపట ఉమా ప్రసాద్ అనుమాన స్పదం గా తిరుగుచుండగా అతనిని పట్టు కొని విచారించగా ఈ కేసు తో పాటు ఖాన పురం హవేలీ పోలీసు స్టేషన్ లో 2 కేసులు వైరా పోలీసుస్టేషన్ పరిధి లో 2 కేసులు మరియు ఖమ్మం 2 టౌన్ పరిధి లో 3 కేసులు మరియు ఖమ్మం 3 టౌన్ పరిధి లో ఒక కేసు లో దొంగతనంనకు పాల్పడినట్లు గా నేరం ఒప్పుకొన్నాడు. అతని వద్ద నుండి సుమారు 289 గ్రాముల బంగారపు వస్తువులు సుమారు 21 లక్షల విలువ గల వాటిని పోలీసుల రికవరీ చేశారు.

ఈ కేసులలో సిసిఎస్ , ఎసిపి , ఎం .భోజరాజు , ఖమ్మం టౌన్ ఎసిపి , ఎస్వీ రమణ మూర్తి , సీసీఎస్ , ఇన్స్పెక్టర్లు , బి . బాలాజీ , బి . రాజు , మరియు ఖమ్మం 3 టౌన్ డి.రమేష్ మరియు సిబ్బంది , సిసిఎస్ సిబ్బంది బి . మంగిత్య , 2320 , ఎం . గజేంద్ర , పిసి 2392 , ఎస్ . శ్రీనివాస్ , పిసి 2521 , కె . సుధాకర్ , పిసి 2530. కె.శ్రీనివాస్ , పిసి . 446. లను CP ఖమ్మం అభినందించారు.




---

# శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్ నందు ఘనంగా బోనాలు పండుగ



ఖమ్మం కల్చరల్ జులై 26 ప్రజా జ్యోతి. శ్రీ చైతన్య స్కూల్ మామిల్లగూడెం బ్రాంచ్ ఖమ్మం పాఠశాలలో బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ వేషధారణలో, బోనాలు మోసి ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణను పూలతో అలంకరించారు. డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ, "బోనాలు పండుగ మన సంప్రదాయాలకు ప్రతీక. చిన్నప్పటి నుంచే పిల్లలకు సంప్రదాయాల పట్ల మక్కువ పెంచాలి" అని అన్నారు. అందరూ కలసి ఆనందంగా పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీ విద్య ,ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల నేపథ్యంలో ప్రత్యేక చొర చూపిన పంచాయతీ కార్యదర్శి



తిరుమలాయపాలెం, జూలై 26, ప్రజా జ్యోతి :రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించడంతో ముందు జాగ్రత్తగా గ్రామంలో ప్రత్యేక చొరవ తీసుకొని పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పాటించాలని ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శి రమ్య గ్రామంలో ముందుగానే వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తెలుసుకొని పంచాయతీ సిబ్బందితో అను నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతూ ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్య పరిస్థితిపై పై అధికారులకు తెలియజేస్తూ గ్రామంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రభుత్వ అధికారుల ద్వారా నిర్వహించారు సీజనల్ వ్యాధులు వ్యాపించిన వారిని వైద్యులు పరిశీలించి ఔషధాలతోపాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు సూచించారు. గ్రామాల్లో ఒక డెంగు కేసు నమోదు కాగా మెరుగైన వైద్యం అందించేందుకు డెంగ్యూ కేసును గుర్తించి ఖమ్మం తరలించినట్లు వెల్లడించారు. ఎప్పటికప్పుడు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతూ గ్రామ ప్రజల సంరక్షణ బాధ్యతలు తీసుకున్నానని ఆమె తెలియజేశారు.

# దొంగతన చేసి సినిమా డైరక్షన్

**హైదరాబాద్ :** సినిమా పిచ్చి..ఈ మాట తరుచూ వింటుంటాం. ఎందుకంటే ఆ పిచ్చి ఉన్న వాళ్లు ఏమైనా చేస్తారు..? దేనికైనా తెగిస్తారు. ఒక్కసారి ఈ పిచ్చి పట్టుకుంటే అంత తొందరగా వదలదు. మనం చేస్తున్నది తప్పా..? ఒప్పా..? అన్న ఆలోచన కూడా రాదు. అలాంట సినిమా పిచ్చి ఉన్న ఓ యువకుడు ఏకంగా చోరీలు చేసి మరీ షార్ట్‌ఫిల్మ్‌లుతీశాడు. డైరెక్టర్ అవుదామని కలలు కన్న ఆ యువకుడు చివరికి దొంగతనాలతో విలన్‌గారి కటకటాలపాలయ్యాడు.సినిమా పిచ్చా ఆ యువకుడిని సిక్కోలు నుంచి భాగ్యనగరానికి రప్పించింది. డైరెక్టర్ అవ్వాలన్న ఆశతో ఫిల్మ్‌నగర్ చుట్టూ చక్కర్లు కొట్టాడు.

## కేసీఆర్‌ను బద్నాం చేసే పనులు ఆపండి

**కరీంనగర్ :** రాజకీయ కక్షతో కేసీఆర్ ను బద్నాం చేయాలనే పంపులను ఆన్ చేయడం లేదు. రాజకీయాలకోసం ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్ ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువు అన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు. ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా ప్రాజెక్టు పూర్తిచేశాం. తెలంగాణలో కరువు అనే మాట వినపడవద్దనే సంకల్పంతో ప్రాజెక్టు నిర్మించామని కేటీఆర్ అన్నారు.రెండు జీవనదుల నుంచి నీటిని తీసుకోవాలని బహుళార్ధక ప్రాజెక్టు నిర్మించాం. రెండు రోజులు కేసీఆర్ ఆదేశం మేరకు ఎగువ గోదావరి నుంచి దిగువ వరకు పర్యటించామని కేటీఆర్ తెలిపారు. లోయర్, మిడ్ మానేరులో, శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టుల్లో తక్కువ నీటినిల్వ ఉంది. బాబ్లీ ప్రాజెక్టు నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. లక్ష్మి పంప్ హౌజ్ నుండి నీళ్లు ఎత్తిపోయవచ్చు అని అధికారులను అడిగాం. నీటిని అందించడం లేదని రైతులు బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న సంఘటనను భూతద్దంలోపెట్టి చూస్తున్నారు. రాజకీయం చేయకుండా నీళ్లు అందించాలని కోరుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ కోరారు. 10లక్షల క్యూసెక్కుల నీరు కిందకు వెళ్లడం మా కళ్లారా చూశాం. కానీ, పైనఉన్న ప్రాజెక్టులు నీళ్లులేక చూసి బాధపడుతున్నాం. ప్రభుత్వానికి వాడుకునే తెలివి లేదు. 17 పంపులు పని చేస్తున్నాయి. రాజకీయ పరమైన నిర్ణయం లేకపోవడంవల్ల అధికారులు ఏమి చేయలేకపోతున్నారు. కేసీఆర్ ను బదునాం చేయాలనే పంపులు నడపడం లేదు. ఆరు నెలలు రాజకీయం చెద్దాం. నాలుగున్నరేళ్లు అభివృద్ధికోసం పాటుపడుదామని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ ప్రాజెక్టులకు వేరే మార్గం ద్వారా నీళ్లువచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. నీటిని లిఫ్ట్ చేయాలని కేటీఆర్ కోరారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు ప్రభుత్వానికి గడువు ఇస్తున్నాం. అసెంబ్లీలో నిలదీస్తాం. ఆగష్టు 2వ తేదీ తర్వాత 50వేల మంది రైతులతో కలిసి వెళ్లి మేమే పంపులు ఆన్ చేస్తామని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## శామీర్ పేటలో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ :** హైదరాబాద్ శామీర్ పేట్ లో ఇన్నోవా కారు బీభత్సం సృష్టించింది. అతివేగంతో వచ్చిన ఇన్నోవా కారు అదుపుతప్పి బోల్తాపడింది. ఎదురుగా ఉన్న బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మరణించగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇన్నోవా కారు అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొంటున్నారు.మజీద్ పురా చౌరస్తాలో ఇన్నోవా కారు అతివేగంగా దూసుకొచ్చి పల్టీకొట్టింది. పక్కనే రోడ్డుపై ఉన్న ప్రైవేట్ బస్సును బలంగా ఢీకొట్టింది. దీంతో ఇన్నోవా కారులోని ముగ్గురు మరణించగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై నుంచి బస్సు, ఇన్నోవాకారును పక్కకు తొలగించారు. వేగంగా వచ్చిన ఇన్నోవా కారు బస్సును ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ప్రమాదం సమయంలో కారులో ఐదుగురు ఉన్నట్లు తెలుస్తోంది. చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇన్నోవా కారు ఎక్కడి నుంచి వస్తుంది.. కారులో ఎంత మంది ఉన్నారు.. ఎటునుంచి వస్తున్నారనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ప్రైవేటు రక్తపరీక్షా కేంద్రాల ఆకస్మిక తనిఖీ






**కల్లూరు జూలై 26(ప్రజా జ్యోతి):** మండల కేంద్రము లోని ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలను జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సీతారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు తప్పుడు నివేదికలు ఇచ్చి వారిని భయభ్రాంతులకు గురి చేయవద్దని,డెంగీ అనుమానిత కేసులు ఉన్న యెడల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని,ప్రభుత్వ%శీ% నిర్ణయించిన ధరలను మాత్రమే ప్రజల వద్ద వసూలు చేయాలని అన్ని రక్త పరీక్షా కేంద్రాలు వైద్య ఆరోగ్యశాఖ అనుమతితో మాత్రమే నిర్వహించాలని,అర్హత కలిగిన టెక్నీషియన్ మాత్రమే పరీక్షలు చేయాలనీ,గడువు దాటిన రక్తపరీక్ష కేంద్రాలు క్రమం తప్పకుండా రెన్యువల్ చేయించుకోవాలని,ఇట్టి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని వారిని హెచ్చరించారు.రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న రక్త పరీక్ష కేంద్రాలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది.ప్రముఖ ల్యాబ్ నందు బయో కెమిస్ట్ లేకుండానే అనలైజర్ నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసి షో కాజ్ నోటీస్ ఇవ్వడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో కల్లూరు వైద్యాధికారి డాక్టర్. నవ్యకాంత్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేవతి,సూపర్వైజర్ రామారావు,చార్లెస్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజా రంజిక బడ్జెట్

### సామాన్య ప్రజలకు లాభం చేకూర్చే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు

### మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి



**తిరుమలాయపాలెం, జూలై 26, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ సాక్షిగా ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ తెలంగాణ రైతులంతా ఎప్పటినుండో ఎదురు చూస్తున్న 2 లక్షల రుణమాఫీని మాఫీ చేసిన ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం మొదటి బడ్జెట్లో 2.91.159 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి ఇది ప్రజా పాలన అని నిరూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో పాలేరు శాసనసభ్యులు రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన తెలిపారు. పాలేరు అభివృద్ధిపై పూర్తిగా దృష్టి సారించి నియోజవర్గంలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ జరుగుతూ తిరుగుతూ గ్రామాల సమస్యలు తెలుసుకొని కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాల ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి గ్రామాల్లో ఉన్న సమస్యలను వెలికి తీసి వాటి సమస్యల పరిష్కారానికి పాటుపడాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అదే తడువుగా అధికారులు మంత్రి సూచించిన విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు దృష్టి సారించి తిరుమలాయపాలెం మండలంలోని అజ్మీర తండ నుండి హైదర్ సాయిపేట వరకు తుమ్మలచెరువు కట్ట మరమ్మతులతో పాటు బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు కోటి 60 లక్షల రూపాయలతో వ్యయంతో పనులు ప్రారంభించారు. ఆ ప్రాంత ప్రజలు మంత్రి పొంగులేటి రావటం వల్లనే మా రోడ్డు నిర్మాణం జరుగుతుందని రాష్ట్రాలు మారిన ప్రభుత్వాలు మారిన మా సమస్య పొంగులేటి వాళ్ళనే తీరిందని ప్రజల చిరకాల కోరికని నెరవేర్చిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు అభివృద్ధి పథంలో నడుస్తుందని అతి త్వరలోనే తిరుమలయపాలెం మండలంలో 2500 ఎకరాల్లో 12 టీఎంసీల నీటి సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించబోతున్నారని పొంగులేటి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే పాలేరు మరో కోనసీమ కాబోతుందని ఆయన తెలియజేశారు.

## నిరసనలు వద్దు

**హైదరాబాద్:** తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులకు ఇవాళ శిక్షణ పూర్తి అయిన విషయం తెలిసిందే. తెలంగాణ విపత్తు నిర్వహణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ నేటితో పూర్తయింది. ఈ క్రమంలోనే ఇవాళ ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగులు నిరసనలు, ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదని, మంత్రులు, ఉన్నతాధికారులను కలవాలని, మీ రేవంతన్నగా మీ కోసం నేను అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో నిర్వహించిన అగ్నిమాపక శాఖ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటుకు నిరుద్యోగ సమస్యే అత్యంత కీలకంగా మారిందన్నారు. నిరుద్యోగులు పదేళ్లు ఉద్యోగ, ఉపాధి కోసం ఎదురు చూశారన్నారు.

కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. బడ్జెట్‌లో విద్య, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆలోచనలు వినడమే తమ ప్రభుత్వ విధానమన్నారు. పాసింగ్ ఔట్ పరేడ్ పూర్తి చేసుకున్న వారందరికీ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ క్షణంలో మీ తల్లిదండ్రుల గుండె ఉప్పొంగుతుందన్నారు. అగ్నిమాపక శాఖ అంటే జీతం కోసం చేసే ఉద్యోగం కాదని... విపత్తును జయించే సామాజిక బాధ్యత అన్నారు.